www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 సంచిక: 93 హైదరాబాద్ శనివారం 21-06-2025 పేజీలు: 04 ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## చంద్రబాబుతో చర్చల ప్రతిపాదన.. ముందే కుదుర్చుకున్న ఫిక్సింగ్



**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:** బనకచర్ల అసలు బాగోతం ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో బయటపడిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో ముందే లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకొని గోదావరి, కృష్ణాలో 1500 టీఎంసీలు ఇస్తే చాలంటూ తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కేబినెట్ సమావేశం ఏర్పాటు, చంద్రబాబుతో చర్చల ప్రతిపాదన ముందే కుదుర్చుకున్న ఫిక్సింగ్‌లో భాగమని స్పష్టమైందన్నారు. ఢిల్లీలో సీఎం రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ సందర్భంగా బనకచర్లపై చేసిన వ్యాఖ్యలపై హరీశ్‌రావు స్పందించారు.

సమైక్య రాష్ట్రంలో కాంగ్రెస్, తెదేపా పాలనలో తెలంగాణలో కృష్ణా నదిపై 299 టీఎంసీల మేరకే నిర్మిస్తున్న ప్రాజెక్టులు ఉండటంతో అంతే వాటా మనకు పరిమితమైంది. ట్రైబ్యునల్ తుది అవార్డు వచ్చే వరకు 299 టీఎంసీలు సరిపోవని, ఉమ్మడి రాష్ట్ర వాటాలో సగం 405 టీఎంసీలు తాత్కాలికంగా కేటాయించాలని నాడు డిమాండ్ చేశాం. కేసీఆర్ సెక్షన్ 3 ప్రకారం కొత్త టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌తో కృష్ణా ట్రైబ్యునల్ ముందు వాదనలు వినిపించే అవకాశాన్ని సాధించారు. 763 టీఎంసీలు తెలంగాణకు కేటాయించాలని అఫిడవిడ్ వేశాం. రేపో.. మాపో ఆ వాటా సాధించుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి''అని హరీశ్‌రావు అన్నారు.

## సీతక్కా.. ఇదేందక్కా!

మంత్రి సీతక్క నోట అబద్ధాల మూట

92 వేల మందికిపైగా గ్రీన్ చానల్ ద్వారా ప్రతినెలా జీతాలు చెల్లిస్తున్నామని వెల్లడి

పంచాయతీరాజ్‌శాఖలోని చిరుద్యోగులకు రెండు నెలలుగా అసలే అందని వేతనాలు

గ్రీన్ చానల్ అంటూ తాత్సారం



'ఇకపై చిరుద్యోగులకు నెలనెలా వేతనాలు ఇస్తాం. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ (పీఆర్ఆర్డీ) పరిధిలో పనిచేసే సుమారు 92 వేల మంది పైచిలుకు ఉద్యోగులకు గ్రీన్‌చానెల్ ద్వారా రూ.115 కోట్లు చెల్లిస్తాం. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో వీరికి కూడా ఒకటో తేదీనే వారి అకౌంట్లలో వేతన మొత్తాన్ని జమచేస్తాం'

2

# డేంజర్‌లో మీ పాస్‌వర్డ్‌లు..

### 16 బిలియన్ల అకౌంట్ల సమాచారం హ్యాకర్ల చేతికి!

చరిత్రలోనే అతిపెద్ద డేటా ఉల్లంఘన

యాపిల్, ఫేస్‌బుక్, గూగుల్ సహా అనేక సేవల యూజర్ల డేటా బహిర్గతం

2025 ఆరంభం నుంచి 30 డేటాసెట్లలో కోట్ల కొద్దీ రికార్డులు గుర్తింపు

దుర్వినియోగానికి సిద్ధంగా తాజా సమాచారం ఉందన్న పరిశోధకులు




3



3

## ఎమ్మెల్యేలు నాయిని, కడియం శ్రీహరిపై మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు

భద్రకాళి ఆలయం ఎవరి జాగీరూ కాదన్న మంత్రి

కడియం శ్రీహరి తన పదవికి ఎసరు పెడుతున్నారని సురేఖ ఆరోపణ

గోదావరి పుష్కరాలకు కేంద్రం రూ.200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి

కేంద్ర మంత్రులు చొరవ చూపకపోతే చరిత్రహీనులవుతారని సురేఖ వ్యాఖ్య



## సిద్ధిపేటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్

దుబ్బాకలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తాం: మంత్రి వివేక్

గజ్వేల్ లో 3500 ఇండ్లు..2 00 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్: మంత్రి వివేక్ వెంకటస్వామి

హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్

సంగారెడ్డిలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్సందర్శించిన కలెక్టర్

3

## ఆ ఐదు పంచాయతీలు తెలంగాణకు అప్పగించాలి

పోలవరం ప్రాజెక్టు నిర్వహణను ఉమ్మడి ఏపీలోనే వ్యతిరేకించామన్న కవిత

తెలంగాణకు చెందిన 7 మండలాలను ఏపీకి అన్యాయంగా అప్పగించారని ఆరోపణ

పోలవరం సామర్థ్యం పెంచడంతో ముంపు పెరుగుతోందని ఆందోళన

ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణకు వెనక్కి ఇవ్వాలని డిమాండ్

జూన్ 25న ప్రధాని సమావేశంలో ఈ విషయం ప్రకటించాలని విజ్ఞప్తి



2

## చంద్రబాబుతో చర్చలకు సిద్ధం..

గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి

పీఎఫ్ఆర్ ఇచ్చే ముందు తెలంగాణను సంప్రదించకపోవడమే వివాదానికి కారణమని వెల్లడి

ఈ నెల 23న కేబినెట్ సమావేశం అనంతరం ఏపీని చర్చలకు ఆహ్వానిస్తామన్న సీఎం

రాష్ట్రాల మధ్య జలవివాదాలు చర్చల ద్వారానే పరిష్కారమవుతాయని స్పష్టీకరణ



2

## భద్రకాళి అమ్మవారి బోనాలు వాయిదా..



భద్రకాళి అమ్మవారి బోనాలు తాత్కాలికంగా వాయిదా..

రాజకీయ విభేదాలతోనే పోస్ట్‌పోన్!

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రకటన..

రాజకీయ విభేదాలను అమ్మవారికి ముడిపెట్టి ఇబ్బందులు సృష్టిస్తారనే నిర్ణయం

2

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

## మాజీ డీజీపీ ఒత్తిడితోనే!

మాజీ డీజీపీ ఆదేశాలతోనే ట్యాపింగ్ చేశానని చెప్పిన ప్రభాకర్ రావు..

ప్రభుత్వంలోని పెద్దలెవరూ తనకు తెలియదంటున్న ప్రభాకర్ రావు..

తన పైఅధికారి అయిన డీజీపీ చెప్తేనే అన్నీ చేశానంటున్న ప్రభాకర్ రావు..

చాలా వరక తెలియదు.. గుర్తులేదనే సమాధానాలు చెప్తున్న ప్రభాకర్ రావు..



3

## కొండా మురళి వ్యాఖ్యలపై స్పందించిన టీపీసీసీ చీఫ్



2

## కేటీఆర్, జగదీశ్‌రెడ్డి పిటిషన్‌పై హైకోర్టులో వాదనలు... కోర్టును సమయం కోరిన తీన్మార్ మల్లన్న!

కేటీఆర్, జగదీశ్‌రెడ్డిలపై మేడిపల్లి పీఎస్ కేసు

కొట్టివేయాలని హైకోర్టులో వారిద్దరి పిటిషన్

ఫేక్ వీడియో ఆరోపణలపై తీన్మార్ మల్లన్న ఫిర్యాదు

తప్పుడు సెక్షన్లని కేటీఆర్ తరపు లాయర్ వాదన

విచారణ ఈ నెల 27కు వాయిదా వేసిన హైకోర్టు



2

# ఎమ్మెల్యేలు నాయిని, కడియం శ్రీహరిపై మంత్రి కొండా సురేఖ తీవ్ర వ్యాఖ్యలు



- భద్రకాళి ఆలయం ఎవరి జాగీరూ కాదన్న మంత్రి
- కడియం శ్రీహరి తన పదవికి ఎసరు పెడుతున్నారని సురేఖ ఆరోపణ
- గోదావరి పుష్కరాలకు కేంద్రం రూ.200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- కేంద్ర మంత్రులు చొరవ చూపకపోతే చరిత్రహీనులవుతారని సురేఖ వ్యాఖ్య

**హైదరాబాద్ జూన్ 22(సిద్దిపేట పవర్):**

రాష్ట్ర మంత్రి కొండా సురేఖ వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం విలేకరులతో జరిపిన సమావేశంలో ఆమె పలు అంశాలపై ఘాటుగా స్పందించారు. భద్రకాళి ఆలయ వివాదం నుంచి మొదలుకొని, తన మంత్రి పదవిని లక్ష్యంగా చేసుకుని కొందరు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అదే సమయంలో గోదావరి పుష్కరాల నిధులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వంపై, తెలంగాణ కేంద్ర మంత్రులపైనా ఆమె విమర్శలు గుప్పించారు.

**భద్రకాళి ఆలయం ఎవరి సొత్తు కాదు**

ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీరుపై కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. "భద్రకాళి ఆలయం ఎవరి సొంత ఆస్తి కాదు. కానీ కొందరు అది తమదే అన్నట్లుగా భావిస్తున్నారు" అంటూ నాయినిని ఉద్దేశించి విమర్శించారు. అభివృద్ధి కార్యక్రమాలకు నాయిని రాజేందర్ రెడ్డి అడ్డుపడుతున్నారని ఆమె ఆరోపించారు. భద్రకాళి అమ్మవారికి ఆగమశాస్త్ర నియమాల ప్రకారమే బోనం సమర్పించాలని నిర్ణయించామని, అయితే అక్కడ జంతుబలులు ఇస్తారంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. "అమ్మవారు శాకాహారి అనే విషయం అందరికీ తెలుసు. ఏళ్లుగా అక్కడ పనిచేస్తున్న అర్చకుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకున్నాం. బల్కంపేట దేవాలయం నుంచి బోనం తీసుకొచ్చి భద్రకాళి అమ్మవారికి సమర్పిస్తాం" అని సురేఖ స్పష్టం చేశారు.

**కడియం నామోషీ ఫీలవుతున్నారు**

ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై కూడా మంత్రి సురేఖ తీవ్ర ఆరోపణలు చేశారు. కడియం శ్రీహరిని ఉద్దేశించి మాట్లాడుతూ, తాను మంత్రిగా ఉండటం చూసి కడియం నామోషీగా భావిస్తున్నారని అన్నారు. "అందుకే నా మంత్రి పదవి పోతుందని ఆయన తప్పుడు ప్రచారం చేయిస్తున్నారు. ముఖ్యమంత్రి వద్దకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వద్దకు వెళ్లి నాపై లేనిపోనివి చెబుతున్నారు" అంటూ సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. "నాకు అదృష్టం ఉంది కాబట్టి మంత్రి అయ్యాను. ఆయనకు అదృష్టం ఉన్నప్పుడు ఆయన కూడా మంత్రి అయ్యారు. అలాంటప్పుడు నన్ను మంత్రి పదవి నుంచి దిగిపోవాలని అనుకోవడం ఎంతవరకు సమంజసం? నా కుమార్తెకు అదృష్టం లేక ఎమ్మెల్యే కాలేదు. కడియం కుమార్తెకు అదృష్టం ఉంది కాబట్టి ఎంపీ అయ్యింది. అందుకోసం నేను ఆమె ఎంపీ పదవి తీసేయాలని అంటున్నానా?" అని మంత్రి సురేఖ ప్రశ్నించారు.

**పుష్కరాలకు నిధులు, కేంద్రంపై విమర్శలు**

గోదావరి పుష్కరాల నిర్వహణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలని మంత్రి కొండా సురేఖ అన్నారు. పుష్కరాల కోసం కేంద్రం రూ. 200 కోట్లు కేటాయించాలని కోరుతూ లేఖ రాసినట్లు తెలిపారు.

"ఆంధ్రప్రదేశ్‌తో పోలిస్తే తెలంగాణలోనే గోదావరి పుష్కరాలు అధికంగా జరుగుతాయి. భద్రాచలంలోని శ్రీరాముని పాదాల నుంచే గోదావరి ప్రవహిస్తుంది, ఇక్కడే పుష్కరాలు ఘనంగా నిర్వహిస్తాం" అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపడం తగదని హితవు పలికారు. గోదావరి పుష్కరాల నిధుల విషయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలని, లేనిపక్షంలో వారు చేతకాని మంత్రులుగా చరిత్రలో నిలిచిపోతారని ఆమె వ్యాఖ్యానించారు.

# సీజనల్ వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలి

**ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్**

**భీంగల్,జూన్ 20(సిద్దిపేట పవర్):** భీంగల్ మండలంలోని 27 గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా తగు చర్యలు తీసుకొని అంటూ రోగాల నివారణకు కృషి చేయాలనీ ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ అన్నారు.ఈ రోజు భీంగల్ మండల పరిషత్ కార్యలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఏఎన్ఎం లు,ఆశ కార్యకర్తలు, ఐసిడిఎస్,ఐకెపి సిబ్బంది తో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అంటి లార్వా స్ప్రే, ఫోగింగ్ చేయాలనీ, ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడే నిర్వహించాలని కోరడం జరిగింది. డెంగీ జ్వరాలు ప్రభలకుండా ఇంట్లో, పరసరాల్లో నిలువ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని,డెంగ్యూ జ్వరం పరీక్ష యంత్రం సబ్ సెంటర్,పి హెచ్ సిలలో అందుబాటులో ఉన్నాదని ప్రజలు వినయోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో డిఎల్ పి ఓ శివ కృష్ణ,మెడికల్ ఆఫీసర్ అజయ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శారద,ఎంపీవో శివచరణ్, ఆరోగ్య సిబ్బంది, కార్యదర్శులు,ఐకెపి, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



# తేలుకుంటలో పోచమ్మ బోనాలు

**జూలపల్లి,జూన్ 20,(సిద్దిపేట పవర్):** జూలపల్లి మండలంలోని తేలుకుంట గ్రామంలో పెద్దమ్మ తల్లి పట్నాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోచమ్మ బోనాలను ముదిరాజ్ కులస్తులు ఘనంగా జరిపారు.ముదిరాజ్ కులస్తుల ఆహ్వానం మేరకు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ హాజరై,పోచమ్మ బోనాల పూజా కార్యక్రమంలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా రఘువీర్ సింగ్ మాట్లాడుతూ ముదిరాజ్ కులసంఘ సభ్యులతో పాటు,జూలపల్లి మండల ప్రజలందరూ, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడి పంటతో చల్లగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల సంఘ నాయకులు నేవూరి సంపత్,పిట్టల రాజ్ కుమార్, చొప్పరి శేఖర్,గుజ్జేటి శేఖర్, తీగల స్వామి,నేవూరి స్వామి, నేవూరి పర్వతాలు,కట్ల కనక రాజు,తీగల సురేష్, చొప్పరి నర్సింగం,నేవూరి మల్లేశం,పిల్లి భూమయ్య, తీగల అంజయ్య,పిల్లి సంపత్,గుజ్జేటి సంపత్,తీగల రాజనర్సు,తీగల శ్రీధర్, తీగల అశోక్, తీగల సతీష్,తీగల లచ్చయ్య,తీగల వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

# మాజీ డీజీపీ ఒత్తిడితోనే!

- మాజీ డీజీపీ ఆదేశాలతోనే ట్యాపింగ్ చేశానని చెప్పిన ప్రభాకర్ రావు..
- ప్రభుత్వంలోని పెద్దలెవరూ తనకు తెలియదంటున్న ప్రభాకర్ రావు..
- తన పైఅధికారి అయిన డీజీపీ చెప్తేనే అన్నీ చేశానంటున్న ప్రభాకర్ రావు..
- చాలా వరక తెలియదు.. గుర్తులేదనే సమాధానాలు చెప్తున్న ప్రభాకర్ రావు..

**హైదరాబాద్ జూన్ 22(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ట్విస్ట్‌ల మీద ట్విస్ట్‌లు చోటు చేసుకుంటున్నాయి. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో కీలక పరిణామం నెలకొంది. మాజీ డీజీపీ ఆదేశాలతోనే ట్యాపింగ్ చేశానని మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు చెప్పుకొచ్చారు. ప్రభుత్వంలోని పెద్దలెవరూ తనకు తెలియదని పేర్కొన్నారు. తనపై అధికారి అయిన డీజీపీ చెప్తేనే అన్నీ చేశాను అని ఆయన తేల్చి చెప్పారు. చాలా వరకు తెలియదు.. గుర్తులేదనే సమాధానాలను ప్రభాకర్ రావు చెప్తున్నారని సిట్ అధికారులు తెలిపారు.అయితే, 2023 నవంబర్‌లో ఫోన్ ట్యాపింగ్ చేసిన వారిని పిలిచి సిట్ అధికారులు విచారిస్తున్నారు. 615 ఫోన్ నెంబర్లను ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ట్యాప్ చేసినట్లు తేలింది. ఐఏఎస్‌లతో పాటు పోలీసు అధికారుల ఫోన్లనూ కూడా ఆయన ట్యాప్ చేసినట్లు సమాచారం. ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు కిందిస్థాయి అధికారుల ఫోన్లను ట్యాప్ చేశారని చెప్పుకొచ్చింది సిట్.





# కవిత మాటల వెనుక కేసీఆర్ ఉన్నాడు..

# వాళ్ళది ఫ్యామిలీ డ్రామా

- తెలంగాణను దొంగల దొడ్డిగా కల్వకుంట్ల కుటుంబం మార్చింది..
- చేసిన తప్పలను సరిదిద్దుకోవడానికి హరీష్ రావు బనకచర్ల పైన మాట్లాడారు..
- కవిత మాటల వెనుక కేసీఆర్ ఉన్నాడు.. వాళ్ళది ఫ్యామిలీ డ్రామా: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర

**హైదరాబాద్ జూన్ 22(సిద్దిపేట పవర్):**

చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి హరీష్ రావు పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ పైన మాట్లాడుతున్నాడు అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు. హరీష్ రావువి పిచ్చి కూతలు.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు ఆనాడు ఒప్పుకున్నారా? అని ప్రశ్నించారు. తెలంగాణ మీ అయ్య జాగీరా అని రాయలసీమను రతనాల సీమ చేస్తానని కేసిఆర్ మాట్లాడాడా..? అని అడిగారు. ఇక, రోజా ఇంట్లో రొయ్యల పులుసు తిని నోటికొచ్చినట్లు మాట్లాడలేదా..? అని క్వశ్చన్ చేశారు. కేసీఆర్ ఆనాడు తెలంగాణ ముఖ్యమంత్రిగా మాట్లాడాడా లేక రాయలసీమ ముఖ్యమంత్రి అనుకున్నాడా..? అని అద్దంకి దయాకర్ పేర్కొన్నారు.

ఇక, వైఎస్ జగన్ తో కేసీఆర్ ఎందుకు స్నేహం చేశాడు.. నాలుగు సార్లు ఎందుకు ప్రగతి భవన్ కు పిలిచాడు? అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. తెలంగాణ జల వనరులను తాకట్టు పెట్టి ఇప్పుడు నీతి వాక్యాలు చెబుతున్నారు.. బనకచర్ల ప్రాజెక్టు పైన కేసీఆర్ ఎందుకు నోరు విప్పడం లేదు? అని అడిగారు. బేసిన్లు లేవు బేషజాలు లేవని కేసీఆర్ ఆనాడు ఇష్టానుసారంగా మాట్లాడలేదా?.. బనకచర్లకు అవకాశం ఇచ్చిందే కేసీఆర్.. ఆనాడు కళ్లు మూసుకొని కూర్చొన్నాడు అని మండిపడ్డారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశం రెండుసార్లు జరిగితే కేసీఆర్ హాజరు కాలేదు.. ప్రాజెక్టుల పేరు మీద బ్యాగులు మోసుకుపోయింది బీఆర్ఎస్ నాయకులే అని ఆరోపించారు. చీప్ క్యారెక్టర్ ఉన్న చీఫ్ మినిస్టర్ కేసీఆర్.. తెలంగాణను దొంగల దొడ్డిగా కల్వకుంట్ల కుటుంబం మార్చిందని పేర్కొన్నారు. ఇక, కవిత మాటల వెనుక కేసీఆరే ఉన్నారు.. వాళ్లది ఫ్యామిలీ డ్రామా అని ఎద్దేవా చేశారు. కవితకు ఎందుకు కేసీఆర్ షోకాజ్ నోటీసులు ఇవ్వలేదు? అని అద్దంకి దయాకర్ ప్రశ్నించారు.



# ప్రజల సమస్యలను పరిష్కరించండి

- జవాబుదారీతనంతో పని చేయాలి
- సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ
- శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం
- రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**పెద్దపల్లి,జూన్ 20,(సిద్దిపేట పవర్ ):** ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి, ప్రజల మన్నలను పొందాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణ పోలీసుల ధ్యేయమని, 24 గంటలు అందుబాటులో ఉండి, ప్రజలకు సేవలందించాలని పోలీసులకు ఆదేశించారు. విజిబుల్ పోలీసింగ్ ఉండాలని ప్రజలతో మమేకమై పనిచేయడంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల రక్షణ కోసం షీ టీం లు బాగా పనిచేస్తున్నాయని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని రామగుండం పోలీస్ కమిషనర్ సుల్తానాబాద్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డీసీపీ కరుణాకర్,ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై శ్రావణ్ కుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ధర్మపదములో శ్రీవారికి సేవలు అనే అంశముపై టీటీడీ ఉద్యోగులకు శిక్షణ

**డా.ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్.**



**తిరుపతి,జూన్20(సిద్దిపేట పవర్ ):** జూన్ 26,2025 నుంచి తిరుమల శ్రీవారి సన్నిధిలో టిటిడి ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించే అరుదైన అవకాశం తనకు లభించడం ఎంతో మహత్తరమైన భాగ్యంగా భావిస్తున్నట్టు డా.ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ తెలిపారు.టిటిడి వంటి ఆధ్యాత్మిక సంస్థలో ఉద్యోగులకు మార్గనిర్దేశం చేయడం అనేది పవిత్రమైన కర్తవ్యమని ఆయన అన్నారు.టీటీడీ వారి స్వేత,తిరుపతి ప్రాంగణములో ఈ కార్యక్రమాలు జరుగనున్నవని డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.ఈ ప్రసంగంలో ప్రధానంగా ఆగమశాస్త్రానికి అనుగుణంగా విధులను నిర్వర్తించాల్సిన విధానం, ఉద్యోగుల నైతిక బాధ్యతలు, శ్రీవారి సేవలో పాటించవలసిన ఆచారాలు, వివిధ విధానాలు మరియు ప్రోటోకాల్స్ వంటి కీలకాంశాలపై విశ్లేషణాత్మకంగా చర్చించనున్నారు. సేవలో నియమబద్ధత, నిబద్ధత మరియు ఆధ్యాత్మికత ఎలా మిళితమవాలి అన్న దానిపై స్పష్టత ఇవ్వనున్నారని ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని కల్పించిన టిటిడి పాలకవర్గానికి, కార్యనిర్వహణాధికారికి డా. శ్రీనివాస్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిటిడి వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొనబోతుండగా, ఇది వారికి శ్రీవారి సేవలో నూతన దృక్కోణం, ప్రేరణను అందించనుందాన్నారు.

# సిద్దిపేటలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్.

- దుబ్బాకలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తాం: మంత్రి వివేక్
- గజ్వేల్ లో 3500 ఇండ్లు..2 00 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్: మంత్రి వివేక్ వెంకటస్వామి
- హుస్నాబాద్ ప్రభుత్వ ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్
- సంగారెడ్డిలో స్ట్రీట్ ఫుడ్ ఫెస్టివల్సందర్శించిన కలెక్టర్

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:**



సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని వివేక్ వెంకటస్వామి అన్నారు.

ఇవాళ(శుక్రవారం) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమావతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో అడ్వాన్స్ టెక్నాలజీతో స్కిల్ డెవలప్‌మెంట్‌ని ప్రారంభిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే హామీలు నెరవేరుస్తారా అని ప్రజల్లో అనుమానం ఉండేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి సీఎం అయ్యాక రూ. 8లక్షల కోట్లు అప్పు అయిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కంకణం కట్టుకుందని తెలిపారు మంత్రి వివేక్ వెంకటస్వామి

తమ ప్రభుత్వం పేదలను ఆదుకోవాలని ఆలోచన చేస్తోందని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. మహిళలకు రూ.500లకు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్ సౌకర్యం అందిస్తున్నామని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దేశంలో ఎక్కడ లేని విధంగా రైతులకు రూ. 23వేల కోట్ల రుణమాఫీ చేశామని గుర్తుచేశారు. సుమారు రూ.10వేల కోట్ల రైతు భరోసా నిధులను సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల విడుదల చేశారని తెలిపారు. రూ.10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. సన్నవడ్లు పండించే రైతులకు ప్రభుత్వం రూ.500ల బోనస్ ఇస్తోందని వెల్లడించారు.

అంతకుముందు గజ్వేల్‌లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి వివేక్ వెంకటస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జిల్లా కలెక్టర్ హేమావతి పాల్గొన్నారు. గజ్వేల్‌లో 3వేల డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. గృహజ్యోతి కింద 79 వేల మంది లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ అందిస్తున్నామని చెప్పారు .

పేదలకు రేషన్‌కార్డ్ ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు. 600 గజాల స్థలంలో ప్రతి నిరుపేద ఇండ్లు కట్టుకునేందుకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. విద్య, వైద్యం, ఇండ్లు, రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. 600 గజాల కంటే ఎక్కువ ఇంటి నిర్మాణం ఉండేలా లబ్ధిదారులు చూసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ పథకాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.





## మల్లన్న,కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితుల లకు అర్ అండ్ ప్యాకేజి అందించండి.

**జిల్లా ఇన్ చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ కు డిబిఎఫ్ విన్నపం**

మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసుతులకు ఉపాధి హమి పనులను అమలు చేయాలని, పెండింగ్ అర్ అండ్ అర్ ప్యాకేజి ని అందజేసి ఆత్మ హత్యలను ఆపాలని జిల్లా ఇన్ చార్జి మంత్రి ,రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కల్పన,గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి కి దళిత బహుజన ఫ్రంట్ విన్నవించింది. శుక్రవారంనాడు ప్రజ్ఞాపూర్ హరిత హొటల్ వద్ద మంత్రి వివేక్ కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి లు సన్మానించి వినతి పత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ నేతలు శంకర్,ఎగొండ స్వామి లు మాట్లాడుతూ జిల్లాలో ని గజ్వేల్, ములుగు మండలాలకు గత ప్రభుత్వ హయం లో బలవంతంగా తరలించ బడ్డ మల్లన్న సాగర్,కొండపోచమ్మ సాగర్ భూ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో భూ సేకరణ చట్టం 2013 ప్రకారం అర్ అండ్ ప్యాకేజీ, నష్ట పరిహారం అందజేయకపొవడంతో భూనిర్వాసితులు ఆత్మహత్యలకుబపాల్పడుతున్నారన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితులలో నేటికి 600 మందికి అర్ అండ్ అర్ ప్యాకెజి అందలేదని. అధె విధంగా 800 మంది ఒంటరి స్త్రీల కు సైతం అర్ అండ్ అర్ ప్యాకేజి అందించలేదని. మరో 1000 మంది కి 400 ఎకారాలకు నష్టపరిహారం అందలేదని, 18 సంవత్సరాల నిండిన కొంతమంది వయొజనులకు సైతం అర్ అండ్ అర్ ప్యాకేజి అందలేదు.

1600 మంది నిర్వాసితులకు ప్లాట్లను అందజేస్తు సర్టిఫికేట్ లను ఇచ్చినప్పటికీ ప్లాట్ స్థలాలను చూపలేదన్నారు. ఉపాధిహమి పనులను చూపించాలి. మల్లన్న సాగర్ లోని 14 నిర్వాసిత కాలనిలైన ఎర్రవళ్ళి లో 629 , కుటుంబాలు,సింగారం లో 330 మంది ,లక్ష్మాపూర్ లో మంది,రాంపూర్ లో 110, మంది,వేములఘాట్ లో 610 కుటుంబాలు, పల్లెపహడ్ లో 468 కుటుంబాలకు ఉపాధి కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులున్నప్పటికి గత అయిదు సంవత్సరాలుగా పనులు చూపించక పొవడంతో కూలీలు అర్ధాకలితో జీవిస్తున్నారని మంత్రి కి విన్నవించినట్లు డిబిఎఫ్ నేతలు శంకర్,ఎగొండ లు తెలిపారు. ఉపాధి హమి పనులను కల్పించి ఉపాధి హమి చట్టాన్ని పరిరక్షించాలని కోరారు. భూ నిర్వాసితు కాలనిలలో స్మశాన వాటికలు,కమ్యూనిటీ హల్ లు,పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలు,గ్రామ పంచాయతి భవనసలు నిర్మించిన కనీస వసతులను కల్పించాలన్నారు. కొండపొచమ్మ సాగర్ మామిడ్యాల గ్రామం లో నష్టపరిహారం అందక పోవడంతో దాచరం అనిల్ అనే నిర్వాసితుడు ఆత్మహత్య కు పాల్పడ్డాడని, అ కుటుంబాన్ని అదుకొవాలి.కనుక అందరికి నష్టపరిహారం అందజేయాలని కొరారు. ఇందిరమ్మ ఇండ్ల ఎస్సీ లబ్ది దారులకు అడ్వాన్స్ ఇవ్వాలి. ఇందిరమ్మ ఇండ్లు మంజూరై ఇండ్లు నిర్మించుకోవడానికి అర్ధికంగా ఇబ్బందులు పడుతున్న ఎస్సీ లబ్దిదారులకు అడ్వాన్స్ ఇవ్వాలని జిల్లా ఇన్ చార్జి మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ కు డిబిఎఫ్ నేతలు శంకరగ,ఎగొండలు విన్న వించారు. పేదల ఇండ్ల సొంత ఇంటి కళ నేరవేర్చాలని కొరారు. గజ్వేల్ లో గత ప్రభుత్వం నిర్మించిన 1200 డబుల్ బెడ్ రూమ్ లకు లాటరీ ద్వారా ఎంపిక చెసిన లబ్దిదారులకు ఇండ్లను కేటాయించాలని విన్నవించారు.దాచారం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను అందజేయాలని కొరారు



## చేర్యాల IMA (ఇండియన్ మెడికల్ అసోసియేషన్) ఏకగ్రీవ ఎన్నిక

**చేర్యాల, జూన్ 20 ( సిద్దిపేట పవర్)** చేర్యాల స్థానిక అక్షయ హాస్పిటల్ యందు డాక్టర్ కాశెట్టి మంజుల అధ్యక్షతన ఐఎంఏ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఎన్నిక నిర్వహించడం జరిగింది అధ్యక్షులుగా డాక్టర్ రామగళ్ళ పరమేశ్వర్ గారు, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఏడెల్లి సంతోష్ కుమార్ గారు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ తుంగ రఘునందన్ రానా గారు, కోశాధికారిగా డాక్టర్ కా శెట్టి మంజుల గారు, ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ప్రజల పక్షాన ప్రజల ఆరోగ్య కోసమే అత్యధిక ప్రాధాన్యతనిస్తూ వృత్తిపరంగా డాక్టర్లకు ఎదురయ్యే సమస్యల పట్ల దృష్టి సారిస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ తుంగ శ్వేత, డాక్టర్ శ్రీ వాత్సవ, డాక్టర్ సతీష్, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ సాయి తేజ పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శాలువాతో సత్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 20**

ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమానికి దుబ్బాకకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి మరియు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సిఎస్ఆర్ క్యాంప్ కార్యాలయం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మాజీ ఎంపీటీసీల పోరం అధ్యక్షులు మంద చంద్రసాగర్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం, ఎల్లన్న సురేందర్ రెడ్డి, ఉత్తమ్ నరేష్, ఎర్రోళ్ల బాల్ నర్సు, జీడిపల్లి రమేష్, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం దుబ్బాక మండలం గంభీర్ పూర్ నాయకులు జినుక కనకయ్య. కిష్టగారి శ్రీనివాస్ రెడ్డి. చేపూరి నర్సింలు గౌడ్. మిద్దె ప్రసాద్. తదితరులు పాల్గొన్నారు



# శిలాఫలకానికే పరిమితమా!

**గ్రామానికి గ్రామానికి సంబంధం కలిపేని వారధులు, వర్షా కాలం కొన్ని గ్రామాల మధ్య ఉండే వాగులపై ఉండే లో లెవల్ వంతెనలు కష్టాలు తెచ్చిపెడతాయి. వరద నీటి ఉధృతి గ్రామాల మధ్య రాకపోకలు స్తంబింపజేస్తాయి. దానికి పరిష్కారం హైలెవల్ వంతెనల నిర్మాణాలు. చాలా చోట్ల ఆ వంతెనల నిర్మాణ పనులు శిలాఫలకాలకే పరిమితమవుతున్నాయి. వంతెన నిర్మాణానికి గ్రహణం**

- రెండేళ్లు కావస్తున్నా
- ప్రారంభంకాని పనులు
- వర్షా లు కురిస్తే ప్రజలకు తప్పని తిప్పలు
- అధికారులు మారినా ప్రజా ప్రతినిధులు మారిన
- స్పందించే నాథుడు కరువు

చిన్నకోడూర్, జూన్ 20(సిద్దిపేట పవర్):మండల పరిధి రామునిపట్ల. గోనెపల్లి గ్రామాల మధ్య వాగుపై ఉన్న లోలెవల్ వంతెనతో ప్రతి యేటా వర్షాకాలం లో వరద ఉధృతి కారణంగా రెండు గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఎన్నో మేళ్లుగా ప్రజలు ఈ సమస్య పరిష్కారానికి ఎదురు చూస్తున్నారు. ఈ వంతెన స్థానంలో హై లెవల్ .వంతెనతో పాటు గోనెపల్లి గ్రామం వరకు మూడు కిలోమీటర్లు అప్రోడ్ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం రూ.14.45 కోట్లు మంజూరు చేయగా, 2023 అక్టోబర్లో అప్పటి మంత్రి, సిద్దిపేల ఎమ్మెల్యే హరీశ్ రావు శంకుస్థాపన చేశారు.తప్పని తిప్పలు.అయితే ఇప్పటి వరకు హై లెవల్ వంతెన నిర్మాణ వనులు ప్రారంభం కాలేదు. దీంతో రెండు. రామునిపట్ల గోనెపల్లి గ్రామాల ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. వానా కాలంలో రామునిపట్లగోనెపల్లి గ్రామాల మధ్య వాగు ఉధృతి కారణంగా రాకపోకలు స్తంభించిపో తున్నాయి. దీంతో ఆ గ్రామాల రైతులు వ్యవ. సాయ పనులకు వెళ్లలేక నష్టపోతున్న పరిస్థితి.స్పందించనిఅధికారులు.ఎన్నోయేళ్లుగా స్థానికులు, రైతులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు స్పందించరంలేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్ప టికైనా వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహన దారులు కోరుతున్నారు.ఇబ్బందులు తీర్చండి సారూ.గోనిపల్లి రామునిపట్ల గ్రామాల మధ్య వాగుపై ఉన్న లోలెవల్ వంతెన. స్థానంలో హై లెవల్ వంతెన నిర్మాణం త్వరగా పూర్తిచేసి రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందులు తీర్చాలి. వర్షాలు కురిస్తే వాగు పారితే రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి. వెంటనే వంతెన నిర్మాణ పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి.







## అక్రమ కేసు నమోదుతో తీవ్ర మనోవేదనకు గురై వ్యక్తి ఆత్మహత్యయత్నం

- బాధ్యులపై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలి
- బాధితుని పరామర్శించిన cpi నాయకులు



**చేర్యాల, జూన్ 20 (సిద్దిపేట పవర్)** అక్రమంగా కేసు నమోదు చేయడంతో తీవ్ర మనోవేదనకు గురై పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన సంఘటన చేర్యాల మండలం తాడూరు గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే తాడూరు గ్రామానికి చెందిన ఈరు రాజు అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ భూమిని అతని తమ్ముడైన ఈరు రామకృష్ణ అక్రమంగా ఆక్రమించాలని చూస్తున్నాడు. ఇదే క్రమంలో కొద్ది రోజుల క్రితం రామకృష్ణ తన ట్రాక్టర్ తో దౌర్జన్యంగా రాజు పొలం గెట్టు దున్నుతుండగా రాజు, అతని భార్య రమ్య అడ్డుకోబోగా రామకృష్ణ వారిపై దుర్భాశలాడుతూ దాడి చేశారు. తన ఫోన్, కొంత నగదు డబ్బును రాజు తీసుకున్నాడని ఆరోపిస్తూ ఈ విషయంపై చేర్యాల పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశాడు. రాజుతో పాటు అతని భార్య రమ్య పై కేసు నమోదు అయ్యింది. తమపై లేనిపోని బధనాం పెట్టి అక్రమంగా కేసు నమోదు చేసారని తీవ్రమనోవేదనకు గురైన రాజు గురువారం రాత్రి పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు అతన్ని హుటాహుటిన సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని ఈ సందర్భంగా అతని భార్య రమ్య మాట్లాడుతూ.. తన భర్త ఆత్మహత్యయత్నాని కారణమైన ఈరు రామకృష్ణతో పాటు పురికొలిపిన ఈరు తిరుపతి, ఈరు రామలింగం, నర్రా విజయేందర్ రెడ్డిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని శుక్రవారం పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

## సెయింట్ విన్సెంట్ పాఠశాలలో అంతర్జాతీయ యోగ దినోత్సవం

**ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ జానెట్**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం:**

అంతర్జాతీయ యోగా దినోత్సవం 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో జరుపుకునే శుభదినంలో ప్రధాని మోడీ పిలుపుమేరకు యోగ ఫర్ వన్ ఎర్త్ వన్ హెల్త్ లో భాగంగా సెయింట్ విన్సెంట్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ జానెట్ యోగ యొక్క ఆవశ్యకతను పిల్లలకు వివరిం చారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మానసికంగా శారీరకంగా దృఢంగా ఉండాలన్న భావోద్వేగాలను అదుపు చేయాలన్న యోగ ముఖ్యమని తెలిపినారు.ఈ కార్యక్రమంలో పి.టీ ఎం. శ్రీకాంత్ సిస్టర్ అలీన సిస్టర్ రేణు సిస్టర్ స్టెఫీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దుబ్బాకలో మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి శాలువాతో సన్మానించిన ఆర్. కి భీమసేన. ఆస యాదగిరి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 20.**

సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలో కోమటిరెడ్డి రజనీకాంత్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పలువు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక గనుల శాఖ మంత్రివివేక్ వెంకటస్వామి దుబ్బాక లో సన్మానించిన దుబ్బాక కౌన్సిలర్ ఆశ యాదగిరి బహుజన నేత ఆర్. కి భీమసేన శాలువాతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కరికేనరేష్ ఆశ స్వామివారితో పలువురు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు



## సిద్దిపేటలో మంత్రికి శాలువలతో సన్మానం

- చిన్నకోడూర్ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం.మహేందర్ యాదవ్

**చిన్నకోడూర్, జూన్ 20 (సిద్దిపేట పవర్):** జిల్లా కేంద్రంలోని కొండ భూదేవి ఫంక్షన్ హాల్ లో పలువు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి కి .కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం. మహేందర్ యాదవ్ శాలువాతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.



## అక్బర్ పేటభూంపల్లి మహిళ్ళపై దాడి పుస్తెలతాడు ఎత్తుకెల్లిన గుర్తుతెలియని దుండగులు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 20** సిద్దిపేట జిల్లా అక్బర్ పేట బొంపల్లి మండలంలోని దారుణం జరిగింది శుక్రవారం తెల్లవారుజామున ఉదయం అన్నపూర్ణ అని మహిళ మెడలో నాలుగు తులాల బంగారం గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారుపోలీస్ స్టేషన్ వెనుక ఉన్న వెంచర్ లో వాకింగ్ కు వెళ్ళింది. అదే సమయంలో గుర్తుతెలియని దుండగులు ఆమెపై దాడి చేసి పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు. భూంపల్లి పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు దుండగుల దాడిలో గాయపడిన మహిళ అన్నపూర్ణ చికిత్సకు నిమిత్తం వెంటనే ఆసుపత్రికి తరలించారు. గుర్తుతెలియని గుండాలను పట్టుకొని కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ సిబ్బంది తెలిపారు



# రెండో రోజు బోనమెత్తిన ఆకునూరు

**చేర్యాల, జూన్ 20 (సిద్దిపేట పవర్)** మృగశిర లో చేసే బోనాల పండుగ సందర్భంగా రెండో రోజు కూడా బోనాల పండుగ ను ఘనంగా నిర్వహించారు ఆకునూరు గ్రామస్థులు..రెండో రోజు మాతమ్మ అమ్మ వారికి బోనాలు సమర్పించి, గావు పట్టి తమ భక్తిని చాటుకున్నారు..బోనాల జాతరలో గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...



# మంత్రి వివేక్ పర్యటనలో ప్రోటోకాల్ రచ్చ



**కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య తోపులాట**

**సిద్దిపేట పవర్:**

సిద్దిపేట జిల్లా దుబ్బాకకు వెళ్లిన మంత్రి వివేక్ వెంకటస్వామి పర్యటనలో ప్రోటోకాల్ రచ్చ చెలరేగింది. దుబ్బాక బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఫోటోను ఫ్లెక్సీ లో చిన్నగా వేశారని గులాబీ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు ఆందోళనకు దిగారు. దీంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోవడంతో తోపులాట జరిగింది. రంగంలోకి దిగిన పోలీసులు ఇరు పార్టీల కార్యకర్తలను చెదరగొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు చేశారు. మరోవైపు, హస్తం పార్టీ నేతలకు పోటీగా కొత్త ప్రభాకర్ రెడ్డి జిందాబాద్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేశారు. మరోవైపు, ఎటువంటి ప్రోటోకాల్ లేని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి స్టేజీ మీద నుంచి కిందకు దిగాలని బీఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పట్టుబట్టారు. స్టేజీ పైనే ఉంటాడని కాంగ్రెస్ నాయకుల వాదించారు. ఇరు వర్గాలు పోటా పోటీగా నినాదాలు చేయడంతో సభా ప్రాంగణం మొత్తం దద్దరిల్లింది. దీంతో కార్యకర్తలను కంట్రోల్ చేసేందుకు పోలీసుల నానా తంటాలు పడ్డారు.



# ఎస్ఎఫ్ఐ అఖిలభారత మహాసభ సందర్భంగా జెండా ఆవిష్కరణ

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి జూన్ 20**

కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ లో జరగబోయే ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని SFI కొమురవెల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు . దాని అనంతరం SFI కొమురవెల్లి మండల కార్యదర్శి కర్రోల లెనిన్ రాజ్ మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ (SFI) 18వ అఖిల భారత మహాసభలు 2025 జూన్ 27 నుండి 30 వరకు కేరళం రాష్ట్రంలోని కోజికోడ్ పట్టణంలో నిర్వహిస్తున్నాము, ఈ సమావేశాలకు దేశ వ్యాప్తంగా 29 రాష్ట్రాలు, సెంట్రల్ యూనివర్సిటీల నుండి విద్యార్థి ప్రతినిధులు హాజరవుతున్నారు. భారత దేశంలో 50 లక్షల సభ్యత్వంతో అతి పెద్ద విద్యార్థి సంఘంగా SFI ఉంది. దేశంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నిత్యం పోరాడుతున్నది. ప్రస్తుత కేంద్ర పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చుతున్నారు. అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నారు. సిలబస్ మార్పులు చేసి మతతత్వ విధానాలు, మూఢనమ్మకాలు పెంచేలాగా మార్పులు చేస్తున్నారు. విదేశీ యూనివర్సిటీబసు. ఆహ్వానిస్తున్నారు. కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు.వ

ఈ కార్యక్రమంలో మండల నాయకులు భరత్ చరణ్ ప్రణీత్ అజయ్ కార్తీక్ భాను వంశీ తదితరులు పాల్గొన్నారు



# సిద్దిపేటలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ తనిఖీలు

- నలుగురు నకిలీ వైద్యుల గుర్తింపు
- నకిలీ వైద్యులపై త్వరలో పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు
- తెలంగాణ రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ శ్రీనివాస్, సిద్దిపేట ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్




**సిద్దిపేట:**

సిద్దిపేటలో నకిలీ వైద్యులుగా చలామణి అవుతూ అర్హతకు మించి ప్రజలకు వైద్యం అందిస్తున్న నలుగురు వైద్యులను తమ తనిఖీల్లో గుర్తించడం జరిగిందని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మెన్ డాక్టర్ జి శ్రీనివాస్, సిద్దిపేట ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్ తెలిపారు. సిద్దిపేటలోని పలు ప్రైవేటు ఆసుపత్రులు, ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను తెలంగాణ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిద్దిపేట ఐఎంఏ వైద్యుడు డాక్టర్ చందర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ గణేష్‌వెనిశెట్టి, ట్రెజరర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ శ్రీనివాస్‌లతో కలిసి వైస్ చైర్మెన్ డా.శ్రీనివాస్ మాట్లాడుతూ.. సిద్దిపేట పట్టణంలో 20 ఆసుపత్రులలో తనిఖీలు నిర్వహించామన్నారు. పట్టణంలోని ప్రసాద్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్, భార్గవి ఫస్ట్ ఎయిడ్ సెంటర్, సాత్విక ఫస్ట్ ఎయిడ్ సెంటర్, రాజరాజేశ్వరి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఈ నాలుగు ఫస్ట్ ఎయిడ్ సెంటర్లలో అర్హతకు మించి వైద్యం అందిస్తున్నారన్నారు. గతంలో కాంపౌండర్‌గా పనిచేసి డాక్టర్లుగా అవతారం ఎత్తి అధిక మోతాదులో యాంటీబాటిక్ మందులు, స్టెరాయిడ్స్ ఇస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్నారు. త్వరలో వీరిపై పోలీసు స్టేషన్‌లలో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయం నుంచి అనుమతులు తీసుకున్న ఆసుపత్రులలో అర్హత కలిగిన వైద్యులు మాత్రమే ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. సమావేశంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ చందర్, జనరల్ సెక్రటరీ డాక్టర్ గణేష్ వెనిశెట్టి, ట్రెజరర్ డాక్టర్ ప్రణీత్, డాక్టర్ సముద్రాల శ్రీనివాస్, డాక్టర్ సతీష్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని సన్మానించిన కరోటిమాస్టర్ బురాన శ్రీకాంత్

**దుబ్బాక సిద్దిపేట న్యూస్ జూన్ 20**

నిరుపేదలకు ఏండ్ల నాటి సొంతిటి కలను ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సాకారం చేస్తూ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసేందుకు మొట్టమొదటిసారిగా దుబ్బాకకు విచ్చేసిన గౌరవ కార్మిక, మైనింగ్, ఉపాధి శాఖల మంత్రి శ్రీ వివేక్ వెంకటస్వామి గారిని కాంగ్రెస్ పార్టీ యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మున్సిపల్ ఎస్ ఎస్ ఎల్ ఉపాధ్యక్షులు గట్టు శ్రీకాంత్ ఘనంగా సన్మానించడం తదితరులు పాల్గొన్నారు





# మా భూములను రక్షించండి

**MRO కి ముస్త్యాల గ్రామస్తుల వినతి**

**చేర్యాల, జూన్ 20 (సిద్దిపేట పవర్)** ముస్త్యాల గ్రామ శివారులో ఉన్న పర్వే బావి కుంటలో ఉన్న చెరువు శికాన్ని ఆ గ్రామానికి చెందిన కుంటి పోచయ్య గుంటి అంజయ్య గుంటి యాదయ్య అనే అన్నదమ్ములు కుమారులైన శ్రీనివాస్ రాములు వెంకటయ్య సిద్దయ్య భాస్కర్లు పూర్తిగా 1990 సంవత్సరం నుండి ఆక్రమించి పట్టాలు చేయించుకున్నారు.. దాదాపు 21 ఎకరాల 34 గుంటలు భూమి వారి స్వాధీనంలోకి తీసుకున్నారు..ఈ భూమి మా తాతల కాలం నుండి మా మీద ఉంది, దీని మీద దాదాపుగా 30 కుటుంబాలు ఆధారపడి ఉన్నవి..మా భూమి మాకు ఇప్పించగలరని చేర్యాల MRO కి ముస్త్యాల గ్రామస్తుల విన్నవించుకున్నారు...దీనికి స్పందించిన MRO అన్ని విషయాలు పరిగణించి మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు..

# ఎం డి పి ఎస్ కేసులో నిందితుడు అరెస్ట్

**సిద్దిపేట పవర్ కొమురవెల్లి జూన్ 20**

కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన NDPS కేసులో నిందితుడిని అరెస్టు చేసిన L. శ్రీనివాస్ చేర్యాల సి. ఐ * L.శ్రీనివాస్ చేర్యాల కేసు వివరాలు తెలియపరుస్తూ* తేదీ: 20. 06 .2025 నాడు రాంసాగర్ గ్రామానికి చెందిన పాకనాటి అరవింద్ తండ్రి కనకయ్య వయస్సు: 22 సం.లు, కులం: SCమాల వృత్తి: పెట్రోల్ బంక్ వర్కర్ అను వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి గంజాయి త్రాగుడుకు అలవాటు పడి, గంజాయి కొనుక్కొని వచ్చి ఎక్కువ డబ్బులకు అమ్ముదామని నిర్ణయించుకుని. తేదీ: 19.06.2025 కొంత గంజాయిని కొనుక్కొని వచ్చి ఈరోజు తేదీ: 20 062025 ఉదయం 09:30 గంటలకు రాంసాగర్ గ్రామ శివారులో లోని ఒక తుమ్మ చెట్టు వద్ద గంజాయి తాగి, ఇతరులకు అమ్ముదామని అక్కడ గంజాయితో వేచి ఉండగా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ యస్. ఐ రాజు గారు పట్టుకుని అట్టి వ్యక్తి పై గంజాయి/ NDPS కేసు నమోదు చేయగ, ఈ రోజు తేదీ: 20.06. 2025 నాడు L. శ్రీనివాస్ చేర్యాల సి. ఐ అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని సి. ఐ గారు ఒక ప్రకటనలో తెలిపారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని చేర్యాల సిఐ శ్రీను గారు తెలిపినారు. ఈ కార్యక్రమంలో చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు




# గంజాయి రహిత జిల్లా కోసం ప్రతి ఒక్కరు సహకరించాలి

- **గంజాయి ఇతర మత్తుపదార్థాల నివారణ గురించి నార్కటిక్స్ డాగ్స అనుమానస్పద ప్రాంతాలలో తనిఖీలు.**
- **గంజాయి ఇతర మత్తుపదార్థాల బారిన పడకుండా తల్లిదండ్రులు పిల్లలను ఒక కంటితో కనిపెడుతూ ఉండాలి.**

గంజాయి ఇతర మత్తుపదార్థాల పై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది గంజాయి రహిత జిల్లా గురించి ప్రతి ఒక్కరూ సహకరించాలి వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగారెడ్డిపల్లి గ్రామ శివారు ఇందిరమ్మ కాలనీ, ఎల్లమ్మ టెంపుల్ ఏరియా హోటల్స్, పాన్ షాప్స్ కిరాణా షాపులలో ఇతర అనుమానాస్పద ప్రదేశాలలో డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల గురించి నార్కోటిక్ డాగ్స్ తో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలు మత్తు పదార్థాలు కలిపిన చాక్లెట్స్ ఎవరైనా కలిగి ఉన్నా లేక అక్రమంగా రవాణా చేసిన పాన్ షాపులలో కానీ ఇతర షాపులలో అమ్మిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.గంజాయి ఇతర మత్తుపదార్థాలు ఎవరైనా కలిగి ఉంటే అమ్మిన విక్రయించిన వెంటనే డయల్ 100 లేదా తెలంగాణ యాంటీ నార్కటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్,1908 లేదా సిద్దిపేట వన్ టౌన్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.





